నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
# సూర్య
www.suryaa.com
## ఎన్టీఆర్ - కృష్ణా
శనివారం 5 ఏప్రిల్ 2025 పేజీలు 8

## అకాల వర్షానికి నీట మునిగిన ధాన్యం

**ఆదుకోవాలని కోరుతున్న అంబాపురం, నైనవరం గ్రామాల రైతులు**



**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** చేతికొచ్చిన పంట అకాల వర్షానికి నీటమునిగింది. మరికొంత ధాన్యం కాలువలోకి కొట్టుకోపోయింది. దీంతో రైతులు ప్రభుత్వ సాయంకోసం ఎదురుచూస్తున్నారు. విజయవాడ రూరల్ పరిధిలోని అంబాపురం, నైనవరం గ్రాహేలలో ధాన్యాన్ని రైతులు రోడ్లపైన ఆరబోశారు.

వివరాలు 2లో...




ఒకటి కాదు రెండు కాదు అడ్డగోలుగా బైక్‌లు, కార్ పార్కింగ్‌లు.. పాలిక్లినిక్ రోడ్డులో నలంద స్కూల్ నుంచి సిద్ధార్థ సర్కిల్ వరకు వెళ్ళాలంటేనే నరకయాతనే.. బెంగళూరు భవన్ ముందు అయితే మరీ అడ్డగోలుగా పార్కింగ్‌లు ... రోడ్డుకు అడ్డంగా బైక్‌లు తీయమని అడిగితే ఎదురు దాడికి దిగుతున్నారని ఆరోపిస్తున్నారు వాహనదారులు... అయితే ఇక్కడ వ్యవహారంపై ట్రాఫిక్ పోలీసులపై పలు అనుమానాలు రెకెత్తిస్తున్నాయి.



### పాలిక్లినిక్ రోడ్డులో....

# అస్తవ్యస్తంగా ట్రాఫిక్

- ఒకవైపు ఆక్రమణలు.. మరోవైపు అడ్డగోలుగా వాహనాలు పార్కింగ్
- బెంగళూరు భవన్ వద్ద అక్రమణలతో ట్రాఫిక్ నరకం
- బెంగళూరు భవన్ వైపు కన్నెత్తి చూడని ట్రాఫిక్ పోలీసులు

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డులో అటు వాహనదారులతో ఇటు విద్యాసంస్థలకు రాకపోకలతో నిత్యం రద్దీగా ఉంటుంది. అయితే ఒక వైపు ఆక్రమణలు మరోవైపు బైక్‌లు, కారు పార్కింగ్‌లతో అడ్డగోలు పార్కింగ్‌లు చేస్తూ వాహనదారులకు చుక్కలు కనబడుతున్నాయి. మరీ ముఖ్యంగా బెంగళూరు భవన్ వద్ద అయితే పరిస్థితి మరి దారుణంగా ఉంది. మిగతా 2లో...

**పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించటమే**

# కూటమి లక్ష్యం

- యువ పారిశ్రామిక వేత్తలకు ఊతమిచ్చేలా ఇండస్ట్రీయల్ పాలసీ
- ఇప్పటికే రూ. 8.5 లక్షల కోట్లు మన రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చాము
- పరిశ్రమల స్థాపనలో దేశంలోనే మన రాష్ట్రాన్ని టాప్ లో నిలుపుతాము
- 20లక్షల మందికి ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం
- రాష్ట్ర మంత్రులు టి.జి. భరత్, కొండపల్లి శ్రీనివాస్




వివరాలు 2లో




2 లో

# భారీ మొత్తంలో..

## అక్రమ మద్యం సీసాలు ధ్వంసం

- జిల్లాలో నాటు సారా, అక్రమ మద్యం నిర్మూలనకు ఇంకా సమర్థవంతమైన ఎన్ఫోర్స్మెంట్ నిర్వహిస్తాం
- ఎవరైనా అక్రమ మద్యం రవాణా, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు

# పాలిక్లినిక్ రోడ్డులో అస్తవ్యస్తంగా ట్రాఫిక్





(మొదటిపేజీ తరువాయి)

ఉదయం, మధ్యాహ్నం, రాత్రి అన్న తేడా లేకుండా బెంగళూరు భవన్ ముందు వాహనాలు నిలుపుతూ రోడ్డును సగం ఆక్రమించిన పరిస్థితి. నలంద స్కూల్ నుంచి సిద్ధార్ధ సెంటర్ వరకు ప్రయాణించాలంటేనే చుక్కలు కనబడుతున్నాయంటున్నారు వాహనదారులు. గతంలో పలుమార్లు ట్రాఫిక్ పోలీసుల దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా వాహనాలను చెక్ చేయాలన్నా, అర్ధరాత్రులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు చెక్ చేయాలన్నా బెంగళూరు భవన్‌కు కూతవేదు దూరంలోనే పోలీసులు చెక్ చేస్తుంటారు. కాని బెంగళూరు భవన్ ముందు రోడ్డుకు సగ భాగం కార్ పార్కింగ్‌లు చేసినా, బైక్ పార్కింగ్‌లు చేసినా కనిపించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు స్పందించి పాలిక్లినిక్ రోడ్డులో ఆక్రమణలు లేకుండా యధావిధిగా ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా రాకపోకలు సాగేలా చూడాలని కోరుతున్నారు వాహనదారులు. చూడాలి ఇప్పటికైనా ట్రాఫిక్ పోలీసులు ఏ విధంగా స్పందిస్తారోనని.....

# టీడీపీ మైనార్టీ మహిళపై దౌర్జన్యం

### సొంత పార్టీలోనే చిచ్చులు పెడుతున్న రాష్ట్ర మైనార్టీ నేత

### ఎమ్మెల్యే చొరవతొ సర్దుమణిగిన వివాదం





**సింగ్ నగర్, మేనేర్ న్యూస్ :** లక్షలు వెచ్చించి.. కళ్యాణ మండపం కాంట్రాక్ట్ దక్కించుకున్న టీడీపీ మైనార్టీ మహిళపై అదే పార్టీకి చెందిన ఓ వ్యక్తి దౌర్జన్యం చేసిన ఘటన అజిత్ సింగ్ నగర్ ప్రాంతంలో సంచలనం రేకెత్తించింది. వివరాల్లోకి వెళ్లితే అజిత్ సింగ్ నగర్‌కు చెందిన గౌసియా అనే మహిళ టీడీపీలోని మైనార్టీ విభాగంలో ఉంటుంది. సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమా గెలుపుకు కీలక పాత్ర పోషించింది. ఈ నేపథ్యంలో ఆమెకు అజిత్ సింగ్ నగర్ లూనా సెంటర్ లోని బూదాల ఆదామ్ కళ్యాణ మండపాన్ని కాంట్రాక్టర్ గా ఉపాధి కల్పించి, కృతజ్ఞత చూపించారు.అయితే అదే ప్రాంతానికి చెందిన సురేష్ అనే టీడీపీ కార్యకర్త గురువారం రాత్రి కళ్యాణ మండపం వద్దకు వెళ్లి వీరంగం సృష్టించాడు. బూదాల ఆదామ్ కళ్యాణ మండపం అనే బోర్డు ఓ గుర్తు తెలియని వ్యక్తి తొలగించాడు. ఈ సమాచారం తెలుసుకున్న గౌసియా ఈ విషయాన్ని పార్టీ పెద్దల దృష్టిలో పెట్టింది. ఈ విషయంపై స్థానికంగా ఉన్న టీడీపీ రాష్ట్ర మైనార్టీ నాయకుడు సురేష్‌ను గౌసియాపై ఘర్షణకు ఉసిగోలిపినట్టు సమాచారం. అసలు వివరాలు ఏమీ తెలుసుకోకుండా సురేష్, ఆ మైనార్టీ నాయకుడు తప్పుడు సమాచారం ఇవ్వడంతో గౌసియాపై చేలరేగిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న అజిత్ సింగ్ నగర్ పోలీసులకు ఫిర్యాదు ఇచ్చేందుకు సిద్దమై ఎమ్మెల్యే బొండా ఉమా దృష్టిలో పెట్టింది. ప్రస్తుతం డివిజన్ కమిటీల నియామకాలు జరుగుతున్న తరుణంలో సురేష్, రాష్ట్ర మైనార్టీ నాయకుల తీరుతెన్నులపై వివరాలు తెలుసుకున్న ఎమ్మెల్యే వారిని పిలిపించి మందలించినట్లుగా తెలుస్తోంది. దీంతో గౌసియాను సొంత పార్టీ నాయకులపై వ్యతిరేకంగా వెళ్లవద్దని ఎమ్మెల్యే చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

(మొదటిపేజీ తరువాయి)



## అకాల వర్షానికి నీట మునిగిన ధాన్యం

తీరా ఉదయం చూసేసరికి రాత్రి కురిసిన భారీ వర్షానికి ధాన్యం మొత్తం తడిసిపోవడం మరికొంత ధాన్యం కాలవలో కొట్టుకుపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. చేతికొచ్చిన పంట నీళ్ల పాలైందంటూ రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం, అదేవిధంగా గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పందించి ఆదుకోవాలని కోరుతున్నారు అంబాపురం, నైనవరం గ్రామాల రైతులు

## భారీ మొత్తంలో అక్రమ మద్యం సీసాలు ధ్వంసం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** 2013 ఏప్రిల్ నెల నుండి, 2025 ఫిబ్రవరి నెల వరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్ ల పరిధిలో సీజ్ చేసిన వేలకొద్దీ అక్రమ మద్యం బాటిల్స్ ను, నాటు సారాను శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు సబ్ డివిజనల్ పోలీసు అధికారులతో కలిసి ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ ఆర్ గంగాధరరావు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు పోలీస్ అధికారులు ముమ్మరంగా దాడులు, తనిఖీలు నిర్వహించి పెద్ద ఎత్తున అక్రమ మద్యం బాటిల్లను స్వాధీనం చేయగా వాటిని ఈరోజు ధ్వంసం చేయడం జరిగిందన్నారు. జిల్లాలో నాటుసారా, అక్రమ మద్యం నిర్మూలనకు పోలీసు అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సుమారు 65 కేసులలో, 684.83 లీటర్ల నాటు సారాను సీజ్ చేసి ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఇదే రీతిలో ఎన్ఫోర్స్మెంట్‌ను సమర్ధవంతంగా నిర్వహిస్తామని, జిల్లాలో నాటుసారా, అక్రమ మద్యం, గంజాయి, గుట్కా, పేకాట వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు. ఎవరైనా అక్రమ మద్యం రవాణా, విక్రయాలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.అక్రమ మద్యం రవాణా, విక్రయాలు, నాటుసార తయారీకి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే హెల్ప్ లైన్ నెంబర్- 14405, డయల్ 100,112, సమీప పోలీస్ స్టేషన్ అధికారులకు సమాచారం అందించాలని, ఆలా అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి నాయుడు, అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ బి.సత్యనారాయణ, సబ్ డివిజనల్ డిఎస్పీలు సిహెచ్ రాజా, టి. విద్య శ్రీ, వి.ధీరజ్ నీల్, సిహెచ్ శ్రీనివాస రావు, డిటిసి డిఎస్పి జి.శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ ఎన్ రాజు, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ ఎస్వీఎస్ సూర్యనారాయణ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించటమే కూటమి లక్ష్యం

**యువ పారిశ్రామిక వేత్తలకు ఊతమిచ్చేలా ఇండస్ట్రీయల్ పాలసీ**

**ఇప్పటికే రూ. 8.5 లక్షల కోట్లు మన రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చాము.**

**పరిశ్రమల స్థాపనలో దేశంలోనే మన రాష్ట్రాన్ని టాప్‌లో నిలుపుతాము**

**రాష్ట్రంలో 175 ఇండస్ట్రీయల్ పార్క్ లు ఏర్పాటుకు సన్నాహాలు**

**2 నెలల్లోపే ప్రతి జిల్లాలో ఒక ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు చేస్తాం**

**20 లక్షల మందికి ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం**

**రాష్ట్ర మంత్రులు టి.జి. భరత్, కొండపల్లి శ్రీనివాస్**





**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశంలో రాష్ట్రంలో యువ, నూతన పారిశ్రామిక వేత్తలకు ఊతమిచ్చేలా కూటమి ప్రభుత్వం ఇండస్ట్రీయల్ పాలసీని తీసుకువచ్చామని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి మన రాష్ట్రానికి రూ. 8.5 లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకురావడం జరిగిందని ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టి.జి. భరత్, ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపవర్ మెంట్, రిలేషన్స్ శాఖా మంత్రికొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, ఆర్థికాభివృద్ధి ప్రగతిశీల విధానాల కోసం కార్యాచరణ మార్గదర్శకాలను మంత్రులు టి.జి. భరత్, కొండపల్లి శ్రీనివాస్ లు విజయవాడ నగరంలోని ఓ ప్రైవేటు హోటల్ లో శుక్రవారం విడుదల చేశారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖామాత్యులు టి.జి. భరత్ మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రం నుంచి పారిశ్రామిక వేత్తలు పారిపోయారన్నారు. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానిస్తున్నామని, వారికి అవసరమైన సహకారం అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ఇండస్ట్రీయల్ పాలసీ తీసుకువచ్చింది కాని గైడ్ లైన్స్ రూపొందించలేదన్నారు. గత ప్రభుత్వ హాయాంలో బకాయి ఉన్న సబ్సిడీలను కూడా అతి త్వరలోనే విడుదల చేయనున్నామని మంత్రి హామి ఇచ్చారు. దేశంలోనే బెస్ట్ ఇన్సెంటీవ్ లను అందించే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత నూతన పారిశ్రామిక విధానం తీసుకురావడంతో పాటు గత ప్రభుత్వం విడుదల చేసిన పాలసీకి సైతం గైడ్ లైన్స్ రూపొందించడం జరిగిందని మంత్రి టి.జి. భరత్ తెలిపారు.

రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత, సంబంధాల శాఖామాత్యులు కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మరో రెండు నెలల్లో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు చేస్తామని, అలాగే మరో రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా 175 ఇండస్ట్రీయల్ పార్క్ ల ఏర్పాటు చేస్తామని తెలిపారు. కనీసం మండలానికో ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేయనున్నామని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగ కల్పనలో భాగంగా ఇప్పటి నుంచే పారిశ్రామిక అనుకూల విధానాలు అవలంభిస్తున్నామన్నారు. దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచేలా ఇండస్ట్రీయల్ పాలసీ రూపొందించి అమలు చేయనున్నామని తెలిపారు. ఉపాధి, ఉద్యోగ కల్పనే ధ్యేయంగా సీఎం ఆధ్వర్యంలో ముందుకు వెళుతున్నామని వివరించారు. పి-3, పి-4 విధానంలో ఇండస్ట్రీయల్ పార్క్ లను అభివృద్ధి చేయనున్నామని తెలిపారు. పారిశ్రామికంగా ప్రైవేటు పార్కులు ఏర్పాటు చేయాలన్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కూడా ప్రభుత్వం అవసరమైన ప్రోత్సహాకాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

పరిశ్రమలు, వాణిజ్య, ఆహారశుద్ధి శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్ మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ డూయింగ్ లో భాగంగా ఇండస్ట్రీయల్ ఏర్పాటులో ఫీల్డ్ విజిట్ ను తొలగించాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. ఎర్లీబర్డ్ పోర్టల్ ద్వారా నూతన పారిశ్రామికవేత్తలు తమ యూనిట్ల వివరాలను అప్ లోడ్ చేయాలని సూచించారు. ఉద్యోగ కల్పనకు అధిక అవకావం ఉన్న పరిశ్రమలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు.

అనంతరం ఏపీ ఇండస్ట్రీయల్ డెవలప్ మెంట్ పాలసీ 4.0, ఏపీ ఎంఎస్ఎంఈ, ఎంటర్ ప్రెన్యూర్ డెవలప్ మెంట్ పాలసీ 4.0, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 గైడ్ లైన్స్ ను మంత్రులు టి.జి. భరత్, కొండపల్లి శ్రీనివాస్ లు విడుదల చేశారు. అలాగే వెబ్ పోర్టల్ ను మంత్రులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఎంఎస్ఎంఈడీసీ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ రావు, ఏపీటీపీసీ ఛైర్మన్ వజ్జా బాబూరావు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ చీఫ్ ఎగ్జిక్యూటీవ్ అధికారి గడ్డం శేఖర్ బాబు, ఏపీఎంఎస్ఎంఈడీసీ సీఈవో ఎం. విశ్వ, పారిశ్రామికవేత్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అమెరికా సుంకాలకు మోదీ ట్రంప్ కార్డ్

## భారత ఫార్మా ఉత్పత్తులకు ట్యాక్స్ మినహాయింపు

## ప్రధాని చొరవకు ధన్యవాదాలు: డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి



**విజయవాడ మేజర్ న్యూస్ :** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇటీవల పెంచిన సుంకాలకు భారత ప్రధాని నరేంద్ర మోదీ ట్రంప్ కార్డ్ వేసారని బీజేపీ రాష్ట్ర నాయకుడు, ఎస్సార్సీ ల్యాబొరేటరీస్ అధినేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. అమెరికా ప్రతీకార సుంకాల నుంచి భారత ఫార్మా ఉత్పత్తులకు మినహాయింపు ఇవ్వడం ప్రధాని నరేంద్ర మోదీ పనితీరుకు నిదర్శనమని చెప్పారు. విదేశీ ఉత్పత్తులపై ఇటీవల భారీగా సుంకాలు విధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్,మొత్తం 60 దేశాల కంపెనీలపై సుంకాలు విధించారు. మన దేశం ఎగుమతి చేస్తున్న 90 శాతం జనరిక్ ఔషధాలపై కూడా 27 శాతం టారిఫ్ విధించారు. అయితే రెండు రోజులు గడవక ముందే జనరిక్ మందుల తయారీలో భారత్ గొప్పతనాన్ని గుర్తించి, డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని సుంకాలు విధించే నిర్ణయం వెనక్కి తీసుకున్నారని ఎస్సార్సీ ల్యాబొరేటరీస్ అధినేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి తెలిపారు. ఇదంతా జనరిక్ ఔషధాల తయారీకి మోదీ ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహమే అన్నారు. భారత్ పై సుంకాలు విధిస్తే, లక్షలాది మంది అమెరికన్ల మెడికల్ బిల్లులు పెరిగే అవకాశం ఉందని గ్రహించారని చెప్పారు. అమెరికన్ వైద్యులు సూచించే ప్రతి 10 జనరిక్ ఔషధాల్లో 9 భారత్ నుంచే అమెరికాకు దిగుమతి అవుతున్నాయని, అందువల్ల ఆ నిర్ణయం వెనక్కి తీసుకోవడం మినహా అమెరికాకు మరో ప్రత్యామ్నాయం లేదన్నారు. మరోవైపు అమెరికాలో జనరిక్ ఔషధాలపై సుంకాలు విధించక పోవడం వల్ల భారత్ లో ఫార్మా రంగానికి ఊరట లభిస్తుందని చెప్పారు. ఒక శాస్త్రవేత్తగా, ఫార్మారంగానికి చెందిన పారిశ్రామికవేత్తగా ప్రధాని మోదీ తీసుకున్న చొరవకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఎస్సార్సీ ల్యాబొరేటరీస్ అధినేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి చెప్పారు. ఈ నిర్ణయంతో భారత్ నుంచి ఫార్మా ఎగుతులు ఘననీయంగా పెరిగే అవకాశం ఉందన్నారు.. అదేక్రమంలో అమెరికా ఎగుమతులు కూడా పెరుగుతాయని చెప్పారు. మోదీ చొరవ కారణంగా రెండు దేశాల మధ్య సమతుల వాణిజ్య సంబంధాలు ఏర్పడిందని.. ప్రస్తుతం అమెరికాలో నెలకొన్న అనిశ్చితి కూడా తొలగే అవకాశం లేకపోలేదని.. ఇది పరోక్షంగానూ అమెరికాలో నివసిస్తున్న భారతీయులు ఊరట కలిగిస్తుందని డాక్టర్ ఏలూరి అభిప్రాయపడ్డారు.

# ఏపీ ప్రభుత్వ సెర్ప్‌తో ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ కృషి అవగాహన ఒప్పందం




**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సొసైటీ ఫర్ ఎంపవర్ మెంట్ ఆఫ్ రూరల్ పావర్టీ (సెర్ప్ ) సహకారంతో భారతదేశపు స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్ ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ కృషి కార్యక్రమం కింద ఒక వర్క్‌షాప్ నిర్వహించింది. ఈ మేరకు సెర్ప్ ఆంధ్రప్రదేశ్‌తో ఫ్లిప్‌కార్ట్ సమర్థ్ కృషి ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ) చేసింది. ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ చీఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఆఫీసర్ రజనీష్ కుమార్ మాట్లాడుతూ ఈ సదస్సులో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్ పీఓలు)కు అవసరమైన మార్కెట్ పరిజానం, డిజిటల్ సాధనాలు వారి వ్యాపారాలను విస్తరింప చేయడానికి వ్యూహాలతో సన్నద్ధం చేయడంపై దృష్టి సారించిందన్నారు. ఫ్లిప్‌కార్ట్ ప్రైవేట్ లేబుల్ కిరాణా వ్యాపారానికి సోర్సింగ్ అవకాశాలను కూడా వర్క్‌షాప్ నొక్కి చెప్పిందన్నారు. దీని వలన రైతులు, వ్యవసాయ వ్యాపారాలు జాతీయ మార్కెట్ అవకాశాలను పొందగలుగుతాయని అన్నారు. ఈ భాగస్వామ్యం లో భాగంగా ఎంఎస్ఎంఈలు, వ్యవసాయ వ్యాపారాలు, రైతు సంఘాలకు వ్యూహాత్మక మార్కెట్ అనుసంధానిత, ఇ కామర్స్ ఏకీకరణకు తోడ్పాటు అందించడం ద్వారా మద్దతు ఇస్తుందన్నారు. ఈ భాగస్వామ్యం రాష్ట్రంలోని చిన్న వ్యాపారాలు, రైతులకు స్థిరమైన వృద్ధి, జీవనోపాధి కల్పన, ఆర్థిక చేరికను అందించటం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. సాంకేతికత ఆధారిత పరిష్కారాల ద్వారా చిన్న వ్యాపారాలు రైతులకు మద్దతు ఇవ్వడం ఫ్లిప్‌కార్ట్ లక్ష్యంలో అంతర్భాగం అని, తాము దృష్టి సారించిన అత్యంత కీలకమైన ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి అన్నారు. సెర్ప్ తో భాగస్వామ్యం చేసుకోవడం ద్వారా, వ్యవసాయ వ్యాపారాలు, గ్రామీణ వ్యాపారులకు అవసరమైన సాధనాలు, పరిజానం, డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో వారి పరిధిని విస్తరించడానికి, విజయం సాధించడానికి అవకాశాలను కల్పించడానికి తాము కట్టుబడి ఉన్నాము అని అన్నారు.

# క్వాలిటీ వాల్ యొక్క కొత్త బ్రాండ్, గోల్డెన్ స్పూన్ ప్రారంభం




**విజయవాడ మేజర్ న్యూస్ :** విస్తరణకు గణనీయమైన అవకాశాలతో ఐస్ క్రీమ్ వర్గం భారతదేశంలో వేగంగా పెరుగుతోందని హెచ్ యూఎల్ బిజినెస్ హెడ్ టోలోయ్ టాన్రిడాగ్లీ అన్నారు. ఈ వర్గాన్ని అందరికీ ఆనందదాయకంగా మార్చాలనే ఆశయంతో, క్వాలిటీ వాల్ గోల్డెన్ స్పూన్‌ను ప్రారంభించిందన్నారు. భారతదేశం డెజర్ట్‌లకు భారీ మార్కెట్ ఐస్ క్రీములు, స్తంభింపచేసిన డెజర్ట్‌ల వర్గం తక్కువగా ఉందని, పెరుగుతున్న కోల్డ్ చైన్ మౌలిక సదుపాయాలు ఇంటి రిఫ్రిజిరేటర్ చొచ్చుకుపోవటంతో, వృద్ధికి భారీ అవకాశం ఉందన్నారు. గోల్డెన్ చెంచా ద్వారా, క్వాలిటీ వాల్ ఈ సామర్థ్యాన్ని నొక్కడం, విభిన్న వేసవి ఆనందాలను ప్రవేశపెట్టడం ద్వారా విస్తృత వినియోగదారులతో కనెక్ట్ అవ్వడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఆల్ టైమ్ క్లాసిక్స్ నుండి బోల్డ్ ఇన్నోవేషన్స్ వరకు క్వాలిటీ వాల్ గోల్డెన్ స్పూన్ నాలుగు ఇర్రెసిస్టిబుల్ ఎంపికలను అందిస్తుందన్నారు. టైంలెస్ వనిల్లా, మిథాయ్ మ్యాజిక్, టు ఇన్ వన్ చాక్లెట్ వనిల్లా, మామి డి వనిల్లాను అందుబాటులోకి తీసుకువచ్చా మన్నారు. క్వాలిటీ వాల్ కి బాలీవుడ్ ఐకాన్ బ్రాండ్ అంబాసిడర్ కాజోల్ నటించిన టివిసిని కూడా ప్రారంభించామన్నారు. డిడిబి ముద్రా చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ రాహుల్ మాథ్యూ మాట్లాడుతూ ప్రకటన సంక్షిప్త ఉల్లాసకరమైనది సవాలుగా ఉందన్నారు. ఎందుకంటే బంగారు చెంచా వాగ్దానం చేసే ఆనందం యొక్క సారాన్ని మనకు సంగ్రహించాల్సిన అవసరం ఉందన్నారు. కాజోల్‌తో కలిసి పనిచేయడం, దీని మనోజ్ఞతను చక్కదనం బ్రాండ్ యొక్క ఇమేజ్‌తో సంపూర్ణంగా, దృశ్యపరంగా ప్రతిధ్వనించే ప్రచారాన్ని రూపొందించడానికి ప్రేరణనిచ్చిందని తెలిపారు.

# అర్హులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, ఇల్లు కట్టుకోవడానికి రూ ఐదు లక్షలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర నాయకులు కే వి వి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నివేశనా స్థలాల కోరకు అర్జీలను స్వీకరించి తాసిల్దార్ కు సమర్పించే కార్యక్రమం చేపట్టారు. స్వీకరించిన అర్జీలను చల్లపల్లి తహసిల్దార్ డి. వనజాక్షికి అందజేశారు. ఈ సందర్భంగా కేవీపీ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని విమర్శించారు. పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు చొప్పున పేదలకు నివేశన స్థలాలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు నాయుడు దానిని అమలు చేయడంలో నిమ్మకు నిరెత్తిన వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ హామీలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కమ్యూనిస్టు పాలిత కేరళ రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు రూ. పది లక్షల రూపాయలు నిర్మాణ ఖర్చులు ఇచ్చి ఇల్లు నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి కనీసం రూ 5 లక్షలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా నాయకులు మల్లు పెద్ది రత్నకుమారి, కంఠంనేని జోత్స్నా దేవి, నాగేంద్రమ్మ, సిపిఐ జిల్లా కార్యదర్శి నార్ల వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జి, నియోజక వర్గ కార్యదర్శి అట్లూరి వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు మల్లు పెద్ది బోసు, సిద్దాబత్తుల వాసు, కొల్లూరి శ్రీధర్ ల తొ పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## సామ్‌సంగ్ నుంచి గెలాక్సీ ట్యాబ్ ఎస్ 10ఎఫ్ఈ సిరీస్

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, ప్రారంభ ధర రూ. 42999 వద్ద గెలాక్సీ ట్యాబ్ ఎస్ 10ఎఫ్ఈ, గెలాక్సీ ట్యాబ్ ఎస్ 10ఎఫ్ఈ ప్లస్ లను విడుదల చేసినట్లు వెల్లడించింది. ఇది ప్రీమియం టాబ్లెట్ డిజైన్‌లో గెలాక్సీ పర్యావరణ వ్యవస్థకు సరికొత్త అంశాలను అందిస్తుంది. గెలాక్సీ ట్యాబ్ ఎస్ 10ఎఫ్ఈ సిరీస్‌లో ఇప్పటివరకు అతిపెద్ద స్క్రీన్, దాని డిస్‌ప్లేను విస్తరించే స్లిమ్మర్ బెజెల్‌తో కూడిన గెలాక్సీ ట్యాబ్ ఎస్ 10ఎఫ్ఈ ప్లస్ వినోదం నుండి అధ్యయనం, రోజువారీ పనుల వరకు ప్రతిదానికీ ఆహ్లాదకరమైన, లీనమయ్యే వీక్షణ అనుభవాన్ని అందిస్తుంది. సామ్‌సంగ్ యొక్క తెలివైన లక్షణాలు వినియోగదారులను సులభంగా మరిన్ని చేయడానికి శక్తినిస్తాయి. అయితే సన్నని డిజైన్ వినియోగదారులు ప్రయాణంలో సైతం తమ సృజనాత్మకత, ఉత్పాదకతను సాధించడంలో సహాయపడుతుంది.

## వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్‌లో ప్లేస్మెంట్ డ్రైవ్




**విజయవాడ మేజర్ న్యూస్ :** స్థానిక నున్న గ్రామంలోని వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ లో శుక్రవారం క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. హైదరాబాద్ వారి రాండ్స్టాడ్ కంపెనీ హెచ్ఆర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. వివిధ పరీక్షల అనంతరం 13 మంది విద్యార్థులు ఎంపికైనారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ ఎన్ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాలు పొందిన విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ పిఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి అవకాశాలను ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్ జీవడ్డీ కాసులు విభాగాధిపతులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## దేశ వ్యాప్తంగా బ్రీత్ ఫ్రీ యాత్ర

**విజయవాడ మేజర్ న్యూస్ :** వాయు నాళాల సంబంధిత ఆరోగ్యము, వాటికి సంబంధించి ప్రభావవంతమైన థెరపీ పరిష్కారాలు అందించడము పట్ల అవగాహన కలిగించాలనే దాని నిబద్ధత కొనసాగించడానికి సిప్లా లిమిటెడ్, రోగికి సపోర్ట్ అందించే ఇనీషియేటివ్, బ్రీత్ ఫ్రీ. డాక్టర్ ఎస్. కిరణ్ కుమార్, కన్సల్టెంట్ పల్మోనాలజిస్ట్ డాక్టర్ ఎస్. కిరణ్ కుమార్ అన్నారు. ఇది ప్రభావము చూపే ప్రయాణము, దీనిని దేశము అంతటా కొనసాగిస్తోంది బ్రీత్ ఫ్రీ యాత్రతో. వ్యక్తులకు వారి వాయు నాళాల ఆరోగ్యముని అసెస్ చేయడానికి, అర్థము చేసుకోవడానికి సహాయము చేయడమే ఈ యాత్ర ఉద్దేశ్యము, ఇది బాగా విస్తరించిన అవగాహన, రోగికి నేరుగా సపోర్ట్ అందించడము ద్వారా సాధ్యపడుతుంది, దీర్ఘకాల ఊపిరి రోగాలైన ఉబ్బసము, సిఓపిడి (క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మోనరీ డిసీజ్) వంటి వాటి స్క్రీనింగ్ ఛానెల్స్‌కి యాక్సెస్ మెరుగుపరచడమే ఈ యాత్ర ఉద్దేశ్యము, ఈ బ్రీత్ ఫ్రీ యాత్ర, 335 పట్టణాలకు ప్రయాణము చేసింది, 6,600 పైగా క్యాంపులు నిర్వహించింది. భారతదేశము అంతటా 10 లక్షల రోగులకు సపోర్ట్ అందించిందన్నారు.

## సర్టిఫికెట్స్ పోయినవి

అవనిగడ్డ మెయిన్ రోడ్డులో జిరాక్స్ కాపీలు తీసుకువస్తుండగా నా ఒరిజినల్ పదవ తరగతి సర్టిఫికెట్లు పోయినవి దొరికినవారు. ఈ క్రింది నెంబర్‌కి తెలియజేసిన యెడల వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

**రోల్ నెంబర్ : 2013108120**

ఇట్లు

**విస్సంశెట్టి రామ శివ సుబ్రమణ్యం**

ఫోన్ నెంబర్: 8125261103



## అగ్నిమాపక నిరోధ పరికరాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన వీఎంసీ ఫైర్ సిబ్బంది

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి శుక్రవారం అశ్వా మల్టీ స్పెషలిటీ హాస్పిటల్, గవర్నర్ పేట, మేరీ స్టెల్లా కాలేజ్, ఆర్టీసీ కాలనీ,బెంజ్ సర్కిల్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ తనిఖీ లో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి,రీజినల్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ రాజా పాల్గొన్నారు.

## మహా అన్న సమారాధనకు 'అక్షయ్' విరాళం



పామర్రు ఏప్రిల్ 4 **మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉంద్రపూడి వద్ద గల శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఈనెల 5వ తేదీ నుండి 7వ తేదీ వరకు జరుగనున్న శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన మహా అన్న సమారాధన కార్యక్రమానికి దాతలు పెద్ద ఎత్తున విరాళం అందించారు. పామర్రు మండల పరిధిలోని నాగవరప్పాడు వద్దగల అక్షయ్ ఫుడ్ ఇంపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ 25,678 రూపాయల చెక్కును మహా అన్న సమారాధన కార్యక్రమం నిమిత్తం దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు తాడిశెట్టి వెంకటేశ్వరరావు, మట్టా వెంకటేశ్వరావు, వెన్నా శ్రీనివాసరావు, దాడి పవన్ కుమార్, కూనపరెడ్డి సుబ్బారావు, ఈడే గంటేశ్వరరావ లతోపాటు ఆలయ కార్య నిర్వహణ అధికారి పి.వి.ఎన్.వి. ప్రసాదరావు లు చెక్కును అందుకుని దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ధ్యాన సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

### సహజ యోగ ధ్యాన కేంద్రం రాష్ట్ర కోఆర్డినేటర్ కల్లూరి రామకృష్ణ



**విజయవాడ మేజర్ న్యూస్ :** సహజయోగ ధ్యానాన్ని ప్రతిరోజూ ఆచరించటం కుండలినీ జాగృతి అవ్వడంతో ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందొచ్చునని సహజ యోగ ధ్యాన కేంద్రం రాష్ట్ర కోఆర్డినేటర్ కల్లూరి రామకృష్ణ అన్నారు. హెచ్‌హెచ్ శ్రీ మాతాజీ నిర్మలాదేవి సహజయోగ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 4నుంచి 10వ తేదీ వరకూ ఉమ్మడి కృష్ణాజిల్లాలో జరగనున్న సహజయోగ చైతన్య ప్రచార రథ యాత్ర తెలంగాణా రాష్ట్రం హైదరాబాద్, కోదాడ, హుజూర్‌నగర్, మఠంపల్లి నుంచి జగ్గయ్యపేట వద్ద ఎన్టీఆర్ జిల్లాలో శుక్రవారం ప్రవేశించింది. ఉదయం 6 గంటలకు కంచికచర్ల మీదుగా మూలపాడు చేరుకుంది. 11.30 గంటలవరకూ గ్రామంలో పెద్దఎత్తున ప్రచార కార్యక్రమం జరిగింది. అనంతరం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడికి మధ్యాహ్నం 12 గంటలకు చేరుకుంది. గొల్లపూడి ఒన్‌సెంటరులో సహజయోగులు ఘన స్వాగతం పలికారు. సహజయోగ ట్రస్ట్ మహిళా విభాగం కోఆర్డినేటర్ సుగ్గుల సుధారాణి, ఎన్ఎస్‌పిటి దక్షిణాది రాష్ట్రాలు (ఆంధ్రా, తెలంగాణా, తమిళనాడు, కేరళ) కన్వీనర్ కె.సుభాషిణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిట్టినేని వెంకట్రావు, ఎన్టిఆర్ జిల్లా కోఆర్డినేటర్ యర్రంశెట్టి గాంధీ, ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ ఎస్.శంకర్, కోకన్వీనర్ డి.జయశంకర్, విజయవాడ నగర కోఆర్డినేటర్ టి.రవీంద్రబాబు బృందంలో ఉన్నారు. మధుసూదనరావు, రమాదేవి, అరుణ, కల్పన, విజయ, డి.వెంకటేశ్వర్లు, శిద్ధిరెడ్డి ప్రసాద్ (పాలకొల్లు), రాఘవరావు (కాకినాడ), వైశాలి, టి.లక్ష్మి, సరస్వతి, పావని, సౌజన్య, రాజీ, వై.లక్ష్మి, నాగశిరోమణి తదితరుల బృందం స్వాగతం పలికింది. గొల్లపూడి పరిసర ప్రాంతాల్లో పర్యటించిన రథయాత్ర బృందానికి విశేష స్వాగతం లభించింది. ధ్యాన కేంద్రం ఉన్న స్వాతికిడ్స్ స్కూలు వద్ద పెద్దఎత్తున హారతులు ఇచ్చి యాత్ర బృందానికి ఘనస్వాగతం పలికారు. అనంతరం సాయంత్రం గంటలకు కరెన్సీనగర్‌లో యాత్ర జరిగింది. అడపా రామ్మోహనరావు నేతృత్వంలోని బృందం ఆయా ప్రాంతాల్లో రథయాత్ర రాత్రి గంటల వరకూ కొనసాగింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందించిన ఎమ్మెల్యే తాతయ్య



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 3, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో నందిగామ మండలం, రామిరెడ్డిపల్లి గ్రామంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారు అనారోగ్య కారణాలతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న బాధితులకు హాస్పటల్ బిల్స్ ను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ ( తాతయ్య )సిఫార్సు లెటర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి అప్లై చేయగా సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ.2,81,483ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పల్లెకంటి రత్తమ్మ 66,713, అంగడాల రాజేష్ 21,330, జొన్నలగడ్డ గ్రామానికి చెందిన కొల్లి సుబ్బమ్మ 31019, కొనతమాత్మ కూరు గ్రామానికి చెందిన షేక్ సమీహుద్దిన్ 23,800, కొండూరు గ్రామానికి చెందిన లగడపాటి సాంగయ్య 26,329, బోడేపూడి రాములమ్మ 37,292, తొర్రగుడిపాడు గ్రామానికి చెందిన చావా వీరభద్రరావు 25,000, గోళ్ళమూడి గ్రామానికి చెందిన అన్నాబత్తుల నరేష్‌కు 50,000 వేల రూపాయల చెక్కులను స్థానిక నేతలతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) బాధితులకు అందించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఏటిపట్టు గ్రామాలలో వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్లోబల్ స్థాయిలో నిలబడేలా ఎస్ఆర్ జిఇసి జీవన నైపుణ్యాలు

### గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల 27వ వార్షికోత్సవం

### క్రీడా, సాహిత్య, సాంస్కృతిక పోటీలు, బహుమతులు





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల 27 విద్యా వసంతాల వేడుకల సందర్భంగా శుక్రవారం క్రీడా, సాహిత్య, సాంస్కృతిక విభాగాలకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానోత్సవం జరిపారు. తొలుత కళాశాల వ్యవస్థాపకులు కీ.శే. వల్లూరుపల్లి వెంకట రామ శేషాద్రి రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రార్ధనా గీతంతో ప్రారంభించగా, కళాశాల 27 వ వార్షికోత్సవ వేడుకల కన్వీనర్ ప్రొపెసర్ డా. బి.దాసు వార్షిక నివేదికను సమర్పిస్తూ కళాశాలలో సాంకేతిక విద్యా నైపుణ్యంతో పాటు విద్యార్థులకు, అధ్యాపకులకు సాహితీ, సాంస్కృతిక, క్రీడా రంగాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. సాహిత్య, సాంస్కృతిక వార్షిక నివేదికను డా. జె.ఏ.రంగ బాబు సమర్పిస్తూ సాంస్కృతీ సాహిత్యాల పై శిక్షణ, అవగాహన కల్పించుటకై నేటి తరం విద్యార్ధినీ విద్యార్థులకు పాటల పోటీలు, తెలుగు అంత్యాక్షరి, ఫ్లోర్ క్రాసింగ్, వ్యాసరచన,ఫిక్షనరీ, మైమ్,మిమిక్రీ, ఏకపాత్రాభినయం, వక్తృత్వ పోటీలను నిర్వహించామన్నారు. ప్రథమ. ద్వితీయ స్థానాలలో నిలిచినవారికి బహుమతులను, యజమాన్యం సహకారంతో 81వేల రూపాయల నగదు బహుమతులు విశ్వవిద్యాలయ స్థాయిలో, అంతర్ కళాశాలల రాష్ట్ర స్థాయి అథెలిటిక్స్, క్రీడా పోటీలలో విజేతలైన విద్యార్థులకు, 42 వేల రూపాయల నగదు పారితోషికాన్ని యూనివర్సిటీ బ్లూస్ గా పేరొందిన 21 మంది విద్యార్థులకు, అథ్లెటిక్స్, క్రీడా పోటీలలో పాల్గొన్న 200 మందికి 36 వేల రూపాయలు నగదు పారితోషకాన్ని అందించారు. క్రీడా వార్షిక నివిదికను ఫిజికల్ డైరెక్టర్ మత్తి శివశంకర్ సమర్పిస్తూ జె.ఎన్.టి.యూ.కె. ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్స్ లో మెన్ అండ్ ఉమన్ విభాగాలలో గేమ్స్, అథ్లెటిక్స్‌లలో కళాశాల విద్యార్థినీ విద్యార్థులు బహుమతులు సాధించారన్నారు. బెస్ట్ ఔట్ గోయింగ్ స్పోర్ట్స్ ఉమన్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ విభాగానికి చెందిన కె.అనిత మాట్లాడుతూ ఎస్ఆర్ జిఇసిలో ప్రవేశంతో తోటి విద్యార్థులను చూసి క్రీడా స్ఫూర్తి కల్గిందని, వాలీబాల్, కబాడి, బాస్కెట్ బాల్, అథ్లెటిక్స్ లలో శిక్షణను తీసుకొని రాష్ట్ర స్థాయి, యూనివర్సిటి స్థాయిలో గుర్తింపు పొందడం కళాశాల తనకిచ్చిన అదృష్టమనీ, వారందించిన సహాయ సహకారాలు తనకెంతో సంతృప్తి నిచ్చాయని, నేటి విద్యార్థులు విద్యా ప్రమాణాలతో పాటు క్రీడా రంగంలో కూడా పురోగతిని సాధించాలని, కళాశాల అందుకనుగుణంగా ఉందని పేర్కొన్నారు. బెస్ట్ ఔట్ గోయింగ్ స్పోర్ట్స్ మ్యాన్, సివిల్ ఇంజనీరింగ్‌కి చెందిన టి.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ బాల్యం నుండి క్రీడలపై ఆసక్తి ఉందని, కళాశాలలో ఆటలు ఆడే అవకాశం ఉండదేమోనని భావించానని, కానీ క్రీడలకు సంబంధించి అద్భుతమైన వసతులు కళాశాల యజమాన్యం ఏర్పాటు చేశారని, ఖో ఖో, అథెలిటిక్స్ లో తనకు శిక్షణ ఇవ్వడ మే కాకుండా, అన్ని రకాల క్రీడలపై శిక్షణను అందించి యూనివర్సిటీ, రాష్ట్ర, జాతీయ క్రీడకారులను తయారుచేస్తున్న ఎస్ఆర్ జిఇసి కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపాల్ డా. బుర్రా కరుణ కుమార్ మాట్లాడుతూ నేటితరం విద్యార్థులకు నాణ్యమైన పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసం కలగాలంటే విద్యతో పాటు మనోవికాసం, శారీరక దృఢత్వం, జీవన నైపుణ్యములు అవసరమని, క్రీడల ద్వారా, సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అందుతాయని, ఎంతో గుర్తింపు, వ్యక్తిత్వ వికాస నిర్మాణానికి దోహద పడతాయని తెలిపారు. మన కళాశాల విద్యార్థులు క్రీడారంగంలో ఉన్నత స్థాయికి చేరుతున్నారని చెప్పటం అతిశయోక్తి కాదనీ, గ్లోబల్ స్థాయిలో నిలబడేలా అవసరమైన జీవన నైపుణ్యాలను యాజమాన్య సహకారంతో అందిస్తున్నామని, భవిష్యత్ కాలంలో విద్యార్థులు దృఢ చిత్తంతో ముందుకు సాగేలా కళాశాల ప్రమాణాలు, విధానాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల ఆసక్తిని బట్టి వివిధ విభాగాలలో శిక్షణ ఇస్తున్నామని తెలుపుతూ, సాహితీ, సాంస్కృతిక, క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు శుభాశీస్సులు అందించారు. 27 వ వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు అధ్యాపక అధ్యాపకేతర బృందానికి బహుమతులు కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. కరుణ కుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ డా. పి.కోదండ రామారావు, డా.ఎం.ఆర్.సి.హెచ్.శాస్త్రి, యాజమాన్య సలహాదారులు డా.పి.రవీంద్ర బాబులు అందించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ ఎం.శివ శంకర్, కన్వీనర్ డా.బి.దాసు, కో-కన్వీనర్ డా.టి.శ్రీనివాస రావు, కల్చరల్ కో-ఆర్డినేటర్ డా.జె.ఎ.రంగ బాబు, బెస్ట్ ఔట్ గోయింగ్ స్పోర్ట్స్ ఉమన్ కె.అనిత, బెస్ట్ ఔట్ గోయింగ్ స్పోర్ట్స్ మ్యాన్ టి.వేంకటేశ్వర రావు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను కాపాడుతున్న టీడీపీ

## కుటుంబ సాధికార సారధుల సమావేశంలో ఎమ్మెల్యే గద్దె



**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలన వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని భర్తీ చేసుకుంటూనే మళ్ళీ అలాంటి నష్టం జరగకుండా రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత తెలుగుదేశం పార్టీపైనే ఉందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గంలోని కుటుంబ సాధికారి సారధులతో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటేనే వెనుకబడిన తరగతుల సంక్షేమానికి కృషి చేసే పార్టీ అని అన్నారు. కుటుంబ సాధికార సారధులు ప్రతి 30 మంది ఓటర్లకు బాధ్యతగా ఒకరు ఉంటారని, ఆ 60 మంది ఓటర్లకు అవసరమైన అన్ని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అందచేసే బాధ్యత కేఎస్ఎస్‌లదేనని చెప్పారు. ఇప్పటికే తూర్పు నియోజకవర్గంలో కుటుంబ సాధికార సారధుల.కేఎస్ఎస్. నియామకం 60 శాతం పూర్తి అయ్యిందని, మిగిలిన 40 శాతం కూడా త్వరగానే పూర్తి చేయాలని చెప్పారు. ఆ 30 మంది సంక్షేమానికి ప్రభుత్వం నుంచి ఏమీ చేయాలనే అంశాలతో పాటుగా డివిజన్‌లో అభివృద్ధి పనులు, సమస్యలు వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన పనులపై కేఎస్ఎస్‌ల సమావేశంలో చర్చించి పార్టీ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేలా చూస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అంటేనే ఒక ఆర్గనైజర్ అని అన్నారు. అన్న ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పార్టీ కమిటీలు ఏర్పాటు చేయడం వంటి వ్యవహారాలు చురుకుగా నిర్వహించేవారన్నారు. ఇప్పుడు నారా లోకేష్ ఈ వ్యవహారాలన్నింటిని చూసుకుంటున్నారని చెప్పారు. గత ప్రభుత్వంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని మళ్ళీ జరగకూడదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిత్యం కష్టపడుతున్నాడని అన్నారు. రాష్ట్రాన్ని, ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత టీడీపీపైనే ఉందన్నారు. వెనుకబడిన వర్గాల వారికి ప్రాతినిధ్యం కల్పిస్తూ, మైనార్టీలకు అండగా ఉండేఏకైక పార్టీ తెలుగుదేశమేనని అన్నారు. వారంలో ఒక రోజు ఈ కేఎస్–ఎస్‌లతో సమావేశం జరగాలని, ఇతర కార్యక్రమాలు ఉన్న సమయంలో వారంలో మరో రోజున ఈ కేఎస్ఎస్‌లతో సమావేశం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నుపాటి గాంధీ, చెన్నుపాటి ఉషారాణి, దేవినేని అపర్ణ, చెన్నుపాటి క్రాంతిశ్రీ, రత్నం రమేష్, పడమట సతీష్ చంద్ర, తాడి బాబు రావు, కోనేరు రాజేష్,దాసరి గాబ్రియేల్, నర్రా కిషోర్, పలిశెట్టి అన్నారావు, భాగం సాయి ప్రసాద్, వేముల దుర్గారావు, పడాల గంగాధర్ పాల్గొన్నారు.

# గ్రామాల్లో అన్ని రోడ్లను సీసీ రోడ్లుగా మారుస్తాం..





**పెదపారుపూడి ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ :** పెదపారుపూడి మండల పరిధిలోని యలమర్రు గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామీణ ప్రాంత రోడ్లను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలకు వచ్చే రహదారులను అభివృద్ధి పరచడంతో పాటు గ్రామాల్లో కూడా సిసి రహదారులను ఏర్పాటు చేస్తూ అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే తమ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని అన్ని వర్గాల ప్రజల నుండి మన్ననలు పొందుతోందన్నారు. రానున్న కాలంలో మరిన్ని నిధులను కేటాయించి సిసి రోడ్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తామన్నారు. ప్రతి గ్రామంలోనూ పూర్తిగా అన్ని రోడ్లను సిసి రోడ్లుగా మార్చేందుకు ప్రణాళికలను సిద్ధం చేశామన్నారు. తమ కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో తగిన కార్యాచరణను రూపొందించి అందుకు అనుగుణంగా నిధులను కూడా మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ పాలనపై విసిగిపోయిన ప్రజలు తమ ప్రభుత్వాన్ని గెలిపించారని, తనను కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించడం ద్వారా తాను ప్రజా సేవకుడిగా అందరి అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా స్థానిక నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లాలని, పరిష్కారం కాకపోతే తనను నేరుగా సంప్రదించవచ్చునని ఆయన సూచించారు. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు కలిసిమెలిసి గ్రామాలను అభివృద్ధి పరచుకోవాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. తొలుత యలమర్రు – జమీగొల్వేపల్లి జిల్లా పరిషత్ రోడ్డు నుండి ఎస్సీ స్మశాన వాటిక వరకు నిర్మించిన సిసి రోడ్డును, మరో నాలుగు అంతర్గత రోడ్లను ఆయన ప్రారంభించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, జిల్లా సీనరేజ్ నిధులు 42.40 రూపాయల అంచనాలతో నిర్మించిన ఈ రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొల్లూరి అనూష, ఉపసర్పంచ్ సూరపనేని వెంకట సత్యనారాయణ, ఎండిఓ సీతామహాలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి డి.చైతన్య శ్రీనివాసరావు లతోపాటు పలువురు అధికారులు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా కరపత్రాల పంపిణీ



**జగ్గయ్యపేట,ఏప్రిల్ 4, మేజర్ న్యూస్ :** లౌకిక విలువలను, మైనారిటీల హక్కులను హరిస్తున్న వక్ఫ్ సవరణలకు వ్యతిరేక నిరసన కార్యక్రమంలో భాగంగా మండలంలోని షేర్ మహమ్మద్ పేట, జగ్గయ్యపేట పట్టణంలోని మస్జీద్ ల వద్ద సిపిఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి ఎస్ నాగమణి ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ నాయకులు వివి రాంప్రసాద్, రావెళ్ళ శేషు, బూసమ్మ, షేక్ మేరా సాహెబ్ తదితరులు పాల్గొని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ ప్రజలు లౌకిక విలువలకు, మైనారిటీ ప్రజానీకానికి అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. తన హిందూత్వ మతోన్మాద ఎజెండా అమలులో భాగంగా బిజెపి కేంద్ర ప్రభుత్వం ముస్లిం ప్రజలపై విద్వేషాన్ని చిమ్ముతూ అనేక దాడులు చేస్తున్నది. లవ్ జిహాద్, ఘర్వాపసీ, కామన్ సివిల్ కోడ్, మసీదుల విధ్వంసం, మూక హత్యలతో హిందూత్వ శక్తులు తలపడుతున్నాయి. ఇప్పుడు సరికొత్తగా వక్ఫ్ సవరణ చట్టం ద్వారా ముస్లింలు ధార్మిక, సామాజిక, సాంస్కృతిక సంస్థలపై దాడి తలపెట్టింది. ఈ చట్టం ఆస్తుల కబ్జా చేయడానికి తప్ప, వక్ఫ్ ఆస్తులు అభివృద్ధికి కాదు. దుర్మార్గమైన సవరణలు చేస్తూ ముస్లిం ప్రజల ఆస్తులపై యుద్ధం ప్రకటించే ఈ బిల్లును లౌకిక పార్టీలుగా చెప్పుకునే టిడిపి, జనసేన తో సహా మరికొన్ని పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాలకై బలపరచడంతో నిన్న ఈ బిల్లు ఆమోదం పొందింది. టిడిపి, జనసేనల వైఖరి లౌకికత్వానికి విఘాతం కలిగించాయి. సిపిఎం సహ ప్రతిపక్షాలు ఈ బిల్లును పార్లమెంటులో గట్టిగా ఎదుర్కొన్నాయి. ఒకసారి వక్ఫ్ చేయబడిన ఆస్తులు శాశ్వతంగా వక్ఫ్ ఆస్తులుగా ఉంటాయని వాటి స్వభావాన్ని మార్చే అధికారం ఎవరికి లేదని సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఈ చట్టం చేయబడింది. భారత రాజ్యాంగంలోని 25, 29, 30 తదితర నిబంధనకు వ్యతిరేకంగా ఈ చట్టం చేయబడింది. మసీదులు, దర్గాలు, స్మశానాలు ఇప్పుడు మరింత ప్రమాదంలో పడతాయి. లక్షల ఎకరాల వక్ఫ్ ఆస్తులు కొల్లగొట్టబడతాయి. ఇతర మతాలవారు వక్ఫ్ బోర్డుల్లో సభ్యుల్లో చేర్చి వాటిని వివాదాస్పదం చేసే కుట్ర ఈ సవరణ బిల్లులో ఉన్నది. ఇది భారత ప్రజలను మతపరంగా విభజించే కుట్రలో భాగంగా చేయబడింది. దీన్ని వ్యతిరేకించాలి. ప్రతిఘటించాలి. ఇది కేవలం ముస్లింలే కాదు మొత్తం లౌకిక శక్తులు సమైక్యంగా ముందడుగు వేయాలని కోరారు.

## స్వామి వారి బ్రహ్మోత్సవ శుభ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్ :** మండలంలో తిరుమలగిరి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవ ఆహ్వాన శుభ పత్రికను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తో కలిసి ఆలయ చైర్మన్ కొమరగిరి రవీంద్ర భరద్వాజ్, కార్యనిర్వాహణాధికారి ఎమ్ కె టి ఎన్ వరప్రసాద్ వారి నివాసంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు తిరునగరి రామకృష్ణమాచార్యులు,వేద పండితులు కె ఎస్ ఆర్ అవధాని, కౌన్సిలర్ గింజుపల్లి వెంకట్రావు, గుమ్మా వెంకటేష్, బొల్లిడి అప్పారావు, గుడారు నాగార్జున ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 7న ఏపీ సిపిడిసిఎల్ సి.యండి ఆఫీస్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి





**కంచికచర్ల ఏప్రిల్ 4 మేజర్ న్యూస్ :** సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యులు ఏం. సోమేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి ఏప్రిల్ ఏడో తారీఖున జరుగుతున్న ధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని కోరుతూ పరిటాల కంచికచర్ల సబ్ స్టేషన్ వద్ద కరపత్రాలు పంపిణీ చేశారు. ట్రాన్స్కో, జెన్కో, డిస్కంలలో పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు, ఔట్సోర్సింగ్, డైలీవేజ్, పీస్ రేటు కార్మికుల సమస్యలు,, 2024 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నారా లోకేష్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేస్తామని పాదయాత్రలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఎప్పటికైనా పర్మినెంట్ అవుతామనే ఆశతో విద్యుత్ సంస్థల్లో ఏళ్ల తరబడి కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వచ్చి 10 నెలలు అయినా పర్మినెంట్ చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం విద్యుత్ సంస్థలోని కాంట్రాక్ట్ కార్మికులందరినీ బేషరతుగా రెగ్యులర్ చెయ్యాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) తరపున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కంచికచర్ల సిఐటియు మండల కార్యదర్శి బి.భూషణం తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిషేధం దానివల్ల కలిగే

# సమస్యలపై అవగాహన సదస్సు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా కలెక్టర్ ఆదేశం ప్రకారం గ్రామస్థాయి పరిధిలో చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ, లక్ష్మీపురం 3 సచివాలయం పరిధిలో గల అంగన్వాడి కేంద్రంలో లక్ష్మీపురం సర్పంచ్ కొల్లూరి కోటేశ్వరరావు, పంచాయతీ సెక్రెటరీ అధ్యక్షతన బాల్యవివాహాలు నిషేధం, దానివల్ల ఎదురయ్యే సమస్యల గురించి చర్చించుట ద్వారా మనం కొంత అవగాహన కల్పించగలం. అలాగే బాలల రక్షణ, కౌమార దశలో బాలబాలికలకు అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. అలాగే గ్రామస్థాయి పర్యవేక్షణ కమిటీ ఏర్పాటుచేసి పిల్లల సంక్షేమం, కౌమార సమస్యలపై పిల్లలు కుటుంబాలకు సలహాలు ఇవ్వడం జరిగినది అందుకు గాను ప్రతినెలా మొదటి శుక్రవారం, మూడవ శుక్రవారం గ్రామస్థాయిలో గ్రామ పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేసి, సమావేశం నిర్వహించడం జరిగినది ఈ కమిటీలో సచివాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్థాయి ప్రజలు పాల్గొనడం జరిగింది మహిళా పోలీస్ దుర్గ భవాని అంగన్వాడి కార్యకర్తలు సరిత సుజాత రోజా రాణి లీలావతి ఆశా కార్యకర్తలు నాగలక్ష్మి లతోపాటు కిషోర్ బాలికలు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.



## నారాయణ ఈ ఛాంప్స్‌లో గ్రాడ్యుయేషన్ డే

**విజయవాడ మేజర్ న్యూస్ :** స్థానిక పటమట నారాయణ స్కూల్ ఈ ఛాంప్స్‌లో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా క్లస్టర్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ మాట్లాడుతూ ఉన్నత విద్య ప్రాధాన్యాన్ని విద్యార్థులకు అవగాహన కలిగించారు. పిల్లల ముందు చదువు పట్ల జిజ్ఞాసని అంటే ఇష్టాన్ని కలిగించి కష్టపడి కాదు, ఇష్టపడి చదవాలన్న ఉద్దేశంతో ఘనంగా నిర్వహించే కార్యక్రమం గ్రాడ్యుయేషన్ డే అన్నారు. విద్యార్థి జీవితంలో ముఖ్యమైన మైలురాయి ప్రాథమిక విద్యను ముగించి ఉన్నత విద్యకు అడుగుపెట్టడం విజయానికి ఒక వేదిక అన్నారు. జీవన నైపుణ్యాలు, జ్ఞానాన్ని పెంపొందించడానికి, లక్ష్యాలను సాధించడానికి, ఆత్మవిశ్వాసం, ప్రోత్సాహంతో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించే ధ్యేయంతో గ్రాడ్యుయేషన్ డేని నిర్వహిస్తున్నామని ఉద్ఘాటించారు. ప్రతి విద్యార్థి జీవితంలో నిరంతరం చదవడం, నేర్చుకోవడం ఒక ప్రక్రియ అన్నారు. నిరంతరం చదువు కొనసాగించడం వలన ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు అని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ చాంప్స్ కార్డినేటర్ - జహూర్ ఫాతిమా ఖాన్, ప్రిన్సిపాల్ శామ్యూల్ రాజు, వైస్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కూరాడలో ఉపాధిహామీ పనులు ప్రారంభం



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలంలోని కూరాడ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభించారు. శుక్రవారం ఉదయం టిడిపి నాయకులు కళ్యాణపు నవాబు, శీరం రమేష్ లు కొబ్బరి కాయ కొట్టి ఉపాధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కూరాడ గ్రామంలో పంట బోదెలు, డ్రైన్ల తవ్వకం పనులు చేపట్టారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి వేదికగా
## సాయిబాబా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిలవాలి
### సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కొండపల్లి 'బి' కాలనీ వద్ద నూతనంగా నిర్మితమవుతున్న షిరిడి సాయినాధుని గుడి లో నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవం మతసామరస్యానికి వేదికగా నిలవాలని, ఈ మహోత్సవంలో కుల మతాల అతీతంగా భక్తులు తరలిరావాలని పిలుపునిచ్చారు సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా. శుక్రవారం హజ్రత్ సయ్యద్ షాబుఖారి బాబా ఆస్థాన లో విగ్రహ ప్రతిష్ట శుభ పత్రికను అల్తాఫ్ బాబా కు అందజేశారు కమిటీ సభ్యులు.శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఎళ్లుగా ఎదురు చూస్తున్న సాయిబాబా గుడి నిర్మాణం పూర్తవటం సంతోషకరమని, సాయిబాబా ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా 13 న వేలమందికి అన్నదాన కార్యక్రమం జరుగుటం శుభపరిణామం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడి కమిటీ సభ్యులు పామర్తి.రాంబాబు కోనంకి, రవి, మాజేటి. జవహర్ లాలు, బాలు, బుల్లి రామయ్య, నాగమణి,, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కలంకారి పరిశ్రమను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్తాం






**పెడన, మేజర్ న్యూస్:** ఎంతో ప్రసిద్ధిగాంచిన కలంకారి పరిశ్రమ పట్టణంలో కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల అన్ని కులాల వారికి జీవనోపాధిక ఉంటుందని, ఇటువంటి కలంకారీ పరిశ్రమను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తెలిపారు. ఈ మేరకు బ్రహ్మపురములో గల దేవాంగ కళ్యాణ మండపంలో బళ్ల ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కలంకారీ పరిశ్రమ అభివృద్ధికి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. పరిశ్రమకు అవసరమైన స్థలాలు, భవనాల కోసం ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశామని, ఆయన కూడా ఈ ప్రోగ్రామ్ అమలుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని అన్నారు. జైపూర్ టూర్ నుండి తీసుకున్న బోధనలు క్లస్టర్ సభ్యులు ఇటీవల జైపూర్ పారిశ్రామిక టూర్‌లో పాల్గొని, అక్కడి పరిశ్రమలలో యాంత్రీకరణ విధానాలను పరిశీలించారని, మన కలంకారీ పరిశ్రమలో వాటిని అనుసరించడం ద్వారా మరింత అభివృద్ధి సాధించవచ్చని సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా కలంకారీ పరిశ్రమకు అవసరమైన జాజి ఆకులు, ఇతర సంప్రదాయ వస్తువులను క్లస్టర్‌కు మాత్రమే విక్రయించే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పరిశ్రమలకు ప్రభుత్వ సహాయసహకారాలు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఆర్. వెంకట్రావు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ టూర్ ద్వారా పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన మార్గదర్శకాలు లభించాయని, రాబోయే యువతరానికి ఇది ఎంతో ఉపయుక్తమవుతుందని పేర్కొన్నారు. కలంకారీ పరిశ్రమకు మంచి రోజులు రాబోతున్నాయి - బొడ్డు వేణుగోపాలరావు రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు మాట్లాడుతూ, కలంకారీ పరిశ్రమ అభివృద్ధికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చొరవతో పరిశ్రమకు మరింత మద్దతు అందుతోందని, గతంలో చేసిన ప్రయత్నాల్లోని లోపాలను అధిగమించి, ఈసారి క్లస్టర్ అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళిక రూపొందించామని తెలిపారు. క్లస్టర్ ప్రయోజనాలు క్లస్టర్ ద్వారా రా మెటీరియల్స్ బ్యాంకును ఏర్పాటు చేసి, తక్కువ ధరలకే ముడి సరుకు అందించడంతో ఉత్పత్తి వ్యయం తగ్గించవచ్చని చెప్పారు. వేసవి కాలంలో నీటి కొరత సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే సహా ప్రజాప్రతినిధుల సహాయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, జ్యూవెలరీ పార్క్ అధ్యక్షుడు వెంకట సుబ్బారావు, డిజైనర్ అశ్వినీ కుమార్, టెక్స్‌టైల్ డిజైనర్ ఖుష్ కుమార్, క్లస్టర్ ప్రధాన కార్యదర్శి జంపాన దీక్షా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో పొగాకు రైతులకు భారీ నష్టం



**గన్నవరం, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం బిబి గూడెం రైతు గొంది వెంకట శోభన చలపతిరావు 4 ఎకరాలలో పొగాకు చేయిగా ఎకరానికి 40 క్వింటాళ్లు దిగుబడి క్వింటాకు 15000 వేలు చొప్పున రేటు పలుకుతుందని రేపో, మాపో అమ్మే వాళ్ళం ఇంతలో అకాల వర్షం వచ్చి పొగాకు తడిసిపోయిందని సుమారుగా 6,00,000 నష్టపోయామని రైతు గొంది వెంకట శోభన చలపతిరావు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే బిబి గూడెం రైతు తమ్మిశెట్టి రఘుబాబు 3 ఎకరాలు 30 క్వింటాలు దిగుబడి, గొల్లనపల్లి రైతు యలమదల సుబ్బారావు 4 ఎకరాలు వేయగా 35 క్వింటాలు పంట చేతికి వచ్చే టైం లో అకాల వర్షం వచ్చి పొగాకు రైతులను ముంచిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. సుమారు ఒక్కొక్క రైతుకు 6 లక్షల చొప్పున 20 లక్షలు నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రభుత్వం తడిసిన పొగాకును కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విన్నవించారు. గన్నవరం మండల వ్యవసాయాధికారి వై రజిని బిబి గూడెం, గొల్లనపల్లి గ్రామంలోని రైతు పొలాల్లో పంటను పరిశీలించి పంట మొక్కలు గా ఉండి పంట నేలమట్టం అయితే ప్రభుత్వానికి నివేదించడానికి అధికారం ఉందని, పొగాకు తాళ్లతో కట్టి అమ్మకానికి సిద్ధంగా ఉన్న దానికి నష్టపరిహారం రాదని అని తెలిపారు. రైతులు ఎకరానికి లక్ష రూపాయలు ఖర్చు అయిందని ప్రభుత్వం ఆదుకోకపోతే రైతులు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

## గన్నవరంలో స్టేడియం నిర్మాణానికి కృషి చేయాలి
### గ్రీవెన్స్ సెల్‌కు వినతి పత్రం అందజేసిన నాగరాజు



**గన్నవరం, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా భావించే కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలో క్రీడాప్రాధిక సంస్థ స్టేడియం నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు స్థానిక శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ సంఘం ప్రతినిధి, రాష్ట్ర వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షులు ధనియాల నాగరాజు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని గన్నవరం నియోజకవర్గ అభివృద్ధిలో ముందంజలో ఉన్న తమరు క్రీడారంగ అభివృద్ధికి కూడా చేయూతనందించాలని ఆయన కోరారు. జిల్లా రెండు గా విడిపోయిన తరువాత కృష్ణా జిల్లాలో ప్రభుత్వ క్రీడా ప్రాధికార సంస్థ క్రీడా ప్రాంగణం ఎక్కడ లేదని ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో స్థల అన్వేషణ చేస్తున్నట్లు నాగరాజు తెలిపారు. గన్నవరం ప్రాంతం క్రీడలకు పుట్టినిల్లు ఎంతోమంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించిన చరిత్ర ఉన్నదని సాధన చేస్తే ఈ ప్రాంతం నుండి అంతర్జాతీయ క్రీడాకారులు తయారవుతారని కావునా గన్నవరం లో స్టేడియం నిర్మాణం జరిగేందుకు స్థలం కేటాయించేలా కృషి చేయాలని ధనియాల విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై గతంలో శాసన సభ్యులు యార్లగడ్డ సూచన మేరకు గ్రీవెన్స్ సెల్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని నాగరాజు వివరించారు.

## తి.తి.దే. ధర్మ ప్రచార పరిషత్ ధార్మిక కార్యక్రమాల కరపత్రం ఆవిష్కరణ



**పెడన, మేజర్ న్యూస్ :** ఏప్రిల్ 8 నుండి 11 వరకు నాలుగు రోజుల పాటు ధార్మిక కార్యక్రమాల లకు సంబంధించిన, తితిదే ధర్మప్రచార పరిషత్ కరపత్రాలను పట్టణ స్థానిక దేవాంగ కళ్యాణమండపంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు. తన తండ్రి కాగిత వెంకట్రావు తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్‌గా ఉన్న సమయంలో నాగేశ్వరరావు పేటలో పెద్ద ఎత్తున ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయని, మరికొంత కాలం తర్వాత మళ్లీ వీటిని నిర్వహించేందుకు అవకాశం దొరికిందని పేర్కొన్నారు.ఈ నాలుగు రోజుల పాటు ఆధ్యాత్మిక వేత్తల సహకారంతో ధార్మిక ఉపన్యాసాలు, భజనలు, కుంకుమ పూజలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. తితిదే ధర్మప్రచార పరిషత్ ధర్మాచారిణి జొన్నలగడ్డ మాధవి, ఫణి శాస్త్రి ఉపన్యాసాలు ఏర్పాటు చేయనున్నారు. చివరి రోజు ఏప్రిల్ 11 ఉదయం 10 గంటలకు వంద మంది ముత్తైదువులతో సామూహిక కుంకుమార్చన నిర్వహించనున్నారు. ఇందులో పాల్గొన్న మహిళలకు తిరుమల తిరుపతి దేవస్థానం తరపున అమ్మ వారి రూపు బహూకరించనున్నట్లు చెప్పారు. సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించేందుకు, శ్రీరామచంద్రుని దివ్య తత్వాన్ని ప్రజలకు తెలియజేసేందుకే ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించటం సంతోషకరంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మప్రచార పరిషత్ ప్రతినిధి తురగా ప్రసాద్, ధర్మాచారిణి జొన్నలగడ్డ మాధవి, మునిసిపల్ కమిషనర్ గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర జెండా నీడన ఆదర్శ పాలన అందించడంలో చింతపల్లి కీలకపాత్ర



**గన్నవరం, ఏప్రిల్ 4, మేజర్ న్యూస్ :** పేద ప్రజల శ్రేయస్సు కోసం అనునిత్యం తపిస్తూ ఎర్రజెండా చేతబూని, ఎందరికో స్ఫూర్తినిచ్చిన గొప్ప నాయకుడు చింతపల్లి లక్ష్మా రాయుడు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు అన్నారు. శుక్రవారం బుద్ధవరం గ్రామంలో స్తూపం వద్ద చింతపల్లి లక్ష్మారాయుడు వర్ధంతి కార్యక్రమం వామపక్షాల ఆధ్వర్యంలో జరిగింది. నరసింహారావు మాట్లాడుతూ...తెలంగాణ సాయుధ పోరాటంలో ఆంధ్ర ప్రాంతంలో నేలకొరిగిన తొలి అమర వీరుడు, తన సోదరుడు చింతపల్లి పాపారావు స్ఫూర్తితో లక్ష్మారాయుడు విద్యార్థి దశలోనే ఎర్ర జెండా చేత బూని పోరాటం చేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయాల బాటలో నడవాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం సీనియర్ నాయకులు కొండా వీరాస్వామి మాట్లాడుతూ.. అగ్రవర్ణ ధనిక రైతు కుటుంబంలో పుట్టినా అనునిత్యం పేదల పక్షాన నిలిచారని తెలిపారు. పాలేర్లు, రైతులు, కౌలుదారుల సమస్యల పరిష్కారానికి సాగే ఉద్యమాల్లో ముందు భాగాన నిలిచేవారని గుర్తు చేశారు. బుద్ధవరం పంచాయతీ అభివృద్ధిలో లక్ష్మారాయుడు పాత్ర ఎంతో ఘనసీయమైనదని వివరించారు. బుద్ధవరం సర్పంచ్ బడుగు బాలమ్మ మాట్లాడుతూ.. పేదల సాగు భూములు, ఇళ్ల స్థలాల సమస్యలు, విమానాశ్రయ విస్తరణ బాధితుల తరుపున నిలిచి పోరాడారన్నారు. గన్నవరం ప్రాంతంలోని బుద్ధవరం గ్రామ పంచాయతీలో అత్యధిక మంది పేదలకు ఇళ్ల స్థలాలు సాధించటంలో ఆయన పాత్ర కీలకం అన్నారు. గ్రామాల్లో అందరినీ కూడగట్టి, ఐక్యంగా నిలబెట్టి, నిధులు రాబట్టి గ్రామాభివృద్ధికి పాటు పడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, గండికోట దశరథ రామయ్య, నక్కా రామారావు, తాడిశెట్టి శివయ్య, కోపరేటివ్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు నక్కా కృష్ణయ్య, మరియదాసు, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** దేశం కోసం పనిచేసి ఉన్నత స్థాయికి ఎదిగిన వారిని యువత స్ఫూర్తి గా తీసుకోవాలి అని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ ఉద్బోధించారు. శుక్రవారం విశ్వవిద్యాలయం లో నిర్వహించిన మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనడంతో పాటు సుదీర్ఘకాలం పాటు పార్లమెంట్ సభ్యులగా ఎన్నికైన ఘనత బాబూ జాగ్జీవన్ రామ్ కె దక్కుతుందన్నారు. రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు మాట్లాడుతూ నిమ్న వర్గాల అభ్యున్నతికి పాటుపడిన వారిలో బాబాసాహెబ్ డా బిఆర్ అంబేద్కర్ తర్వాత స్థానంలో ఆయన ఉంటారన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష మాట్లాడుతూ దేశం లో హరిత విప్లవానికి ఆద్యుడు జాగ్జీవన్ రామ్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం.శ్రావణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తొలుత బాబూ జాగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు విభాగాల అధిపతులు, ఆచార్యులు, సహ ఆచార్యులు, సహాయ ఆచార్యులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల సహకార సంఘాల బలోపేతానికి కృషి చేస్తాం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మత్స్యకారుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు రూపొందించి అమలు జరుపుతున్నాయని కృష్ణాజిల్లా మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షుడు కొక్కిలిగడ్డ నాగ రమేష్ అన్నారు. శుక్రవారం ఆయన మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ ఏ నాగరాజుతో కలసి అవనిగడ్డలోని మత్స్యశాఖ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారిని కలిసిన మత్స్యకారుల సహకార సంఘాల నాయకులతో మాట్లాడుతూ జిల్లాలోని మత్స్యకారుల సహకార సంఘాల బలోపేతానికి కృషి చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ అగ్నికుల క్షత్రియుల విభాగం కృష్ణాజిల్లా కన్వీనర్ లకనం నాగాంజనేయులు, నాయకులు,రేవు సువర్ణ రాజు, కర్రి కృష్ణమూర్తి, నాగిడి తాతారావులు ఈ ప్రాంత మత్స్యకారులు ఎదుర్కుంటున్న వృత్తి పరమైన సమస్యలను మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ ఏ నాగరాజు దృష్టికి తీసుకురాగా అధికారులతో సంప్రదించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అవనిగడ్డ మత్స్యశాఖ ఏ డీ ఆర్ ప్రతిభ, ఎఫ్‌డీఓ సునీత పలువురు వి ఎఫ్ ఏ లు పాల్గొన్నారు. మత్స్యకారుల సహకార సంఘం నూతన అధ్యక్షులు గా ఎన్నికై తొలిసారిగా అవనిగడ్డ మత్స్యశాఖ కార్యాలయానికి విచ్చేసిన కొక్కిలిగడ్డ నాగ రమేష్ ను కార్యాలయ సిబ్బంది మత్స్యకార సంఘాల నాయకులు దుష్సాలువాలు కప్పి సత్కరించారు.

## కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుల ఎన్నిక




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డి ఆదేశాల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షుని ఆధ్వర్యంలో అవనిగడ్డ నియోజకవర్గంలోని 6 మండలాలకు పార్టీ అధ్యక్షులను నూతనంగా నియమించారు. అవనిగడ్డ నరహరిశెట్టి శ్రీమన్నారాయణ, నాగాయలంక అందే లెనిన్, కోడూరు ముత్తిరెడ్డి వెంకటేశ్వరరావు, మోపిదేవి నరేంద్రరావు, చల్లపల్లి అప్పి గట్ల వెంకటస్వామి, ఘంటసాల లంక ఆంజనేయులు వర్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు వీరికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొల్లి కృష్ణ నియోజకవర్గ కోఆర్డినేటర్ అందే శ్రీరామ్మూర్తి సమక్షంలో నియామక పత్రాలు అందజేశారు, ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డికి జిల్లా అధ్యక్షులు గొల్లి కృష్ణ సిడబ్ల్యుసి నెంబర్ గిడుగు రుద్దరాజులకు అందే శ్రీరామ్ మూర్తి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## బిసి సమరభేరిని విజయవంతం చేయండి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జనాభా ప్రాతిపదికను ఆధారంగా చేసుకుని బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ కృష్ణాజిల్లా శాఖ అధ్యక్షులు గుంటూరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో ఉన్న బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటూ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈనెల 11వ తేదీ మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ ఉద్యోగాలు,ఉపాధి, రాజకీయ పదవులలో బీసీల రిజర్వేషన్లు 52 శాతం కి పెంచినప్పుడే వారికి పూర్తి న్యాయం జరుగుతుందని అన్నారు. అనంతరం పలువురు నియోజకవర్గ కన్వీనర్లతో కలిసి బీసీ సమరం పేరు గోడపత్రికను ఆవిష్కరించారు. బందరు నియోజకవర్గ అధ్యక్షులు సౌడాడ బాలాజీ, పెడన నియోజకవర్గం అధ్యక్షులు ఈడే కాశీ విశ్వేశ్వరరావు, గుడివాడ నియోజకవర్గం అధ్యక్షులు గుడివాడ బోసు, మచిలీపట్నం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బొమ్మిడి విజయ్, యూత్ వింగ్ నరసింహ, పలువురు బిఎస్పి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బంది కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటాం

### జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణా జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో ఏఆర్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ రహదారి ప్రమాదంలో మరణించిన మురాల వెంకటేశ్వరరావు ఏఆర్‌పీసీ -2081 భార్య వీరమల్లు రాజేశ్వరికి కారుణ్య నియామకం ప్రకారం కృష్ణా జిల్లా పోలీసు కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం కల్పిస్తూ నియామకపత్రాన్ని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు అందచేసినారు. ఈ సందర్భంగా ఎస్పీ మరణించిన కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు యొక్క కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. విధినిర్వహణలో మరణించిన సిబ్బంది కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్ల వేళలా అండగా ఉంటుందని, మనందరం ఒక పోలీసు కుటుంబమని, ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనను కలవవచ్చునని ఎస్పీ వారికి భరోసా కల్పించారు. అదేవిధంగా విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, వృత్తి నైపుణ్యం పెంచుకొని అప్పగించిన విధులను సమర్ధవంతంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని, ఉద్యోగంతో ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వివినాయుడు, అడిషనల్ ఎస్పి ఏ ఆర్ బి.సత్యనారాయణ, ఏవో సుబ్రహ్మణ్యం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి చెట్టును ఢీ కొన్న లారీ

### ప్రాణాలతో బయటపడ్డ లారీ యజమాని, డ్రైవర్...



**జగ్గయ్యపేట,ఏప్రిల్ 4, మేజర్ న్యూస్ :** మండలంలో వైరా నుండి చిల్లకల్లు వైపు వెళ్తున్న బొగ్గు లోడ్ లారీ చిల్లకల్లు రోడ్ లో పెద్ద కాలువ సమీపంలో వేగంగా వస్తూ లారీ అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టడం జరిగింది. ఈ ప్రమాదంలో పూర్తిగా లారీ ముందు భాగం దెబ్బతినడం జరిగింది. లారీ ఢీ కొనడం వల్ల భారీ వృక్షం పూర్తిగా విరిగి నేల మట్టం అయింది. లారీ బొగ్గు లోడుతో ఉండటం వల్ల డ్రైవర్,ఓనర్ కు స్వల్ప గాయాలతో పెను ప్రమాదం తప్పింది. క్షతగాత్రులను జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.

## విద్యార్థులకు క్రీడా పరికరాలు అందజేసిన పూర్వ విద్యార్థులు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** క్రీడా వార్షికోత్సవం సందర్భంగా స్థానిక ఎస్ ఎస్ ఆర్ ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95 పదో తరగతి పూర్వ విద్యార్థులు శుక్రవారం పాఠశాల విద్యార్థులకు క్రీడా పరికరాలు అందజేశారు. రూ. 10,000 లు విలువ గల వివిధ క్రీడా పరికరాలు అందజేశారు. 1994-95 పదో తరగతి పూర్వ విద్యార్థులు బడుగు రమేష్ (బుజ్జిబాబు), పజ్జూరు శ్రీను (మీ సేవా శ్రీను), అవులూరు నాగిరెడ్డి, పల్లపోతు విజయ్ తదితరులు క్రీడా పరికరాలు అందజేసిన వారిలో ఉన్నారు.

## శ్రీరామనవమికి ముస్తాబవుతున్న చలువ పందిళ్ళు



**పెడన, మేజర్ న్యూస్ :** స్థానిక బస్టాండ్ సెంటర్లో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీరామ నవమి వేడుకలకు చలువ పందిళ్లు సిద్ధం చేస్తున్నట్లు గౌడ సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ శ్రీరామ నవమి సందర్భంగా అభయాంజనేయ స్వామి ఆలయంలో సీతారామ కళ్యాణ మహోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందిస్తామని పేర్కొన్నారు. అంతేగాక భారీ అన్న సమారాధన కార్యక్రమం కూడా యొక్క వేడుకలలో ఒక భాగమేనని తెలిపారు. ఆలయం మొత్తం విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబు చేస్తున్నామని అన్నారు. ప్రతిరోజు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

# శ్రీ చైతన్యలో ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ డిప్లొమాల ప్రజెంటేషన్





**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య కృష్ణలంక శాఖలో ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి మాట్లాడుతూ చదువు పట్ల ఆసక్తిని, శ్రద్ధను పాఠశాల పట్ల మక్కువను కలిగించి, ఆట పాటలు, నృత్యాల ద్వారా పిల్లలు వారిలోని నైపుణ్యాన్ని ప్రతిభను పెంపొందించాలన్నారు. పిల్లలు తల్లిదండ్రులు ద్వారా, ఉపాధ్యాయుల ద్వారా, వీడియోల ద్వారా ఆడియోలను వినడం వలన మానసిక ఉల్లాసంతో అభ్యాసంలో భవిష్యత్తు ప్రయాణంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించడానికి పునాది ప్రీప్రైమరీ గ్రాడ్యుయేషన్ డే పిల్లల అభ్యాసంలో ఒక మైలురాయి అన్నారు. బాలల దశను ముగించి ప్రాథమిక పాఠశాల దశకు అడుగు పెడుతూ ఉత్సాహకరమైన ప్రగతిని కోరుకుంటు "అభ్యాస జర్నీని" ఘనంగా జరుపుకుంటు పిల్లలందరు తల్లిదండ్రులతో ఆనందోత్సాహాలతో కేరింతలు కొడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. పిల్లలు ఆశలు, అవకాశాలతో నిండిన భవిష్యత్తు వైపు మొదటి అడుగు వేస్తూ నిరంతరం చదవడం నేర్చుకోవడం అనే ప్రక్రియకు పునాదులుగా ఏర్పరుచుకుంటారు అని విద్యార్థు లకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులకు సర్టిఫికేట్స్ మెడల్స్ ప్రధానం చేశారు. పిల్లలు ఆనందాన్ని వ్యక్తం చేస్తూ నృత్యప్రదర్శనలు చూసి తల్లిదండ్రులు ఆనందపరవశులైనారు. ఈ కార్యక్రమంలో ఈ జి.యం. మురళి కృష్ణ, ఆర్.ఐ.జె రాజేష్ బాబు, జోనల్, ఇన్ చార్జులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.







## నేటి పిల్లలే రేపటి పౌరులు...

### డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజన

### విద్యార్థుల్లో సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన ఎంతో అవసరం : అకౌంట్ ఆఫీసర్ బి సత్యనారాయణమూర్తి

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శుక్రవారం మధ్యాహ్నం తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ అవగాహన కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ సృజన మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులని, విద్యార్థులకు చిన్నతనంలోనే సింగిల్ యూస్ ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహన కల్పించేందుకు వివిధ వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం, ఫాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించి వారిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అకౌంట్స్ ఆఫీసర్ బి.సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ చిన్నపిల్లల్లో చైతన్యం కల్పించడం ద్వారా వారు వారి తోటి మిత్రులకు, తల్లిదండ్రులకు, అవగాహన కల్పిస్తారని వారి ద్వారా సమాజానికి సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం పై అమూల్యమైన సందేశం వెళ్తుందని తెలిపారు. వివిధ రకాల పోటీలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) డాక్టర్ జి సృజన, అకౌంట్ ఆఫీసర్ బి.సత్యనారాయణమూర్తి, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, న్యాయ నిర్ణయతలగా వ్యవహరించారు.

# ప్రోత్సహిస్తే వారు మహోన్నత స్థితికి చేరుకుంటారు

### ఎమ్మెల్యే మండలి

### కోడూరులో ఘనంగా బాలోత్సవ్ -2025

**కోడూరు, మేజర్ న్యూస్ :** చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభ, సృజనాత్మకతను ప్రోత్సహిస్తే వారు మహోన్నత స్థితికి చేరుకుంటారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం కోడూరులోని ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో మండల విద్యా కుటుంబం ఆధ్వర్యంలో బాలోత్సవ్-2025 ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో మరెక్కడా లేని స్థాయిలో కోడూరు మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులందరూ కలిసి గత ఏడు సంవత్సరాలుగా బాలోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమ స్ఫూర్తితో తాను నియోజకవర్గ స్థాయిలో బాలోత్సవాన్ని నిర్వహించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో తెలుగు భాష మనుగడ పరిరక్షణకు నాటి తరం పిల్లలకు తెలుగు నేర్పేందుకు, తెలుగు జాతి, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకునేందుకు 1946లో రేడియో అన్నయ్య - రేడియో అక్కయ్యగా గుర్తింపు పొందిన న్యాపతి రాఘవరావు - కామేశ్వరి దంపతులు ఆంధ్ర బాలానంద సంఘం ఏర్పాటు చేశారన్నారు. తదనుగుణంగా రాష్ట్రంలో అన్ని చోట్ల బాలానంద సంఘాలు ఏర్పడ్డాయాని తెలిపారు. ప్రముఖ చిత్రకారులు - సినీ దర్శకులు బాపు - రమణ ఈ బాలానంద సంఘంలోనే సృజనకు పదును పెట్టి మహోన్నత స్థాయికి చేరుకున్నారని తెలిపారు. నాటి బాలానంద సంఘం తరహాలో ఈ బాలోత్సవం నిలుస్తోందన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఏ కార్యక్రమం చేపట్టినా కోడూరు మండల ఉపాధ్యాయులు తమ వంతు సహకారం అందిస్తున్నారని తెలిపారు. సీఎం చంద్రబాబు గతంలో సంపూర్ణ అక్షరాస్యత కార్యక్రమం చేపట్టిన సమయంలో ఉమ్మడి కృష్ణాజిల్లాలో కోడూరు మండలం మొదటి స్థానంలో నిలిచిందని గుర్తు చేశారు. అవనిగడ్డ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన మహాత్మా గాంధీ కార్యక్రమం, త్యాగరాజు జయంతి, కృష్ణ పుష్కరాల్లో



అవనిగడ్డలో పదివేల మంది విద్యార్థులతో కోలాట ప్రదర్శన కార్యక్రమాల్లో కోడూరు మండల విద్యా కుటుంబం సహకారం అపూర్వం అన్నారు. ఇటీవల కృష్ణానదికి భారీ వరదలు వచ్చిన సమయంలో నియోజకవర్గ విద్యా కుటుంబం అందించిన వరద బాధితులకు అందించిన సహకారం మరువలేనిదన్నారు. విద్యార్థులకు ఇలాంటి క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న జ్ఞాపకాలే జీవితాంతం గుర్తు ఉంటాయన్నారు. ప్రతి ఏటా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న మండల విద్యా కుటుంబాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలలు, హైస్కూళ్ల బాలబాలికలు అద్భుతమైన ప్రదర్శనతో అశేషంగా ఆకట్టుకున్నారు. మండల స్థాయి క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన ఓవరాల్ ఛాంపియన్లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ సందర్భంగా కోడూరు మండలం రామకృష్ణాపురంలో నూతన జడ్పీ హైస్కూల్ అభివృద్ధికి కొల్లి వెంకటేశ్వరరావు - జోగారాణి దంపతులు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ చేతులమీదుగా రూ.25వేలు విరాళం అందచేయగా వారిని ఘనంగా సత్కరించారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు ఆర్థిక సహకారం అందిస్తున్న దాతలను ఎమ్మెల్యే చేతులమీదుగా ఘనంగా సత్కరించారు. ఎంఈఓలు టీవీఎం రాందాస్, విశ్వనాథపల్లి శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ





సభ్యులు యాదవరెడ్డి సత్యనారాయణ, బాలోత్సవ బహుమతుల దాత అప్పికట్ల అప్పారావు, జనసేన మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు, తహసీల్దార్ శ్రీను నాయక్, ఎంపీడీఓ సుధా ప్రవీణ్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, పార్టీ నాయకులు అన్నపరెడ్డి వెంకటస్వామి, పూతబోయిన కరుణకుమార్, అంద్రాజు శ్రీనివాసరావు, బచ్చు వెంకటేష్, జరుగు పోతురాజు, జరుగు ఆదినారాయణ, కాగిత రామారావు, ముద్దినేని చంద్రరావు, కోట సుబ్బారావు, తాతా శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.




18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు **ఎన్.వెంకట్,** ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999